# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.3/2017 తేది. 02-03-2017

**డియర్ కామ్రేడ్స్,**

ఆల్ ఇండియా కార్యవర్గ సమావేశములు తేది. 13-02-2017 నుండి తేది. 14-02-2017 వరకు కాలికట్ పట్టణము కేరళ రాష్ట్రంలో జరిగినవి. ఆ సమావేశములో ముఖ్యంగా నీతి ఆయోగ్ సిఫార్సులు మరియు ఫార్మేషన్ ఆఫ్ సబ్సిడరీ టవర్ కంపెనీ మరియు 3వ పి.ఆర్.సి., సిబ్బందికి ఇవ్వాల్సిన యూనిఫాం గూర్చి ప్రముఖంగా చర్చ జరిగినది. 3వ పి.ఆర్.సి. గూర్చి ఒక ఇంటర్నల్ కమిటీని గూడ నియమించినారు. దానిలో చెన్నై, తమిళనాడు, మహా రాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శులతో పాటు, కా॥ కె.ఎస్. శేషాద్రి సెక్రటరీ, సి.హెచ్.క్యూ. కా॥ ఆర్.కె. కోహిలి, సీనియర్ లీడర్లతో పాటు ఆల్ ఇండియా అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు ఉంటారు. చర్చలలో అలియన్స్ పార్టనర్లను కూడా కలుపుకుంటారు. ఈ సమావేశాలలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. దానిలో భాగంగానే తేది. 16-03-2017 న **కాలింగ్ అటెన్షన్** డేను పాటించాలని తెలియచేసారు.

1. ఆ రోజు లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్‌ను గూడ చేపట్టాలి. 3వ పి.ఆర్.సి.కి డి.పి, గైడ్ లైన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయాలి. (2) మరియు తేది. 16-03-2017 నుండి 15-4-2017 లోపు అందరు ఉద్యోగులచే దేశ ప్రధాన మంత్రి గారికి పోస్ట్ కార్డులు వ్రాయించాలని తీర్మానించినారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి, అధ్యక్షులు మరియు హైదరాబాద్, జిల్లా కార్యదర్శి (12) మంది కామ్రేడ్లు కూడా హజరైనారు. కా॥ ఎన్.డి. రామ్, జనరల్ సెక్రటరీ, సేవ-బి.ఎస్.ఎన్.ఎల్. గారు హజరై ఎన్.ఎఫ్.టి.ఇ.కి అన్ని వేళలలో సహకరిస్తానని తెలిపినారు. కేరళ రాష్టంలో మన యూనియన్ సభ్యుల సంఖ్య తక్కువ, ఐనా కా॥ లతికా జీ నాయర్ సర్కిల్ కార్యదర్శి గారు చాలా హుందాగా సమావేశములు జరిపించి అందరి మన్ననలను పొందారు. మన ఆలిండియా కాన్ఫరెన్స్ నిర్ణీత సమయంలో జరుగునని జనరల్ సెక్రటరీ గారు తెలియచేశారు.

2. ఎగ్జిక్యూటీవ్‌ల 3వ పి.ఆర్.సి. ఆఫీషియల్‌గా బయటకు రిపోర్టు వచ్చింది. దాని ప్రతులు వాట్సప్‌లలో కూడా ముందే వచ్చినవి. మన సి.ఎం.డి. గారు జనరల్ సెక్రటరీలను పిలిచి కొన్ని వివరాలు చెప్పినారు. దానిలో ముఖ్యంగా బి.ఎస్.ఎన్,ఎల్. గత మూడు, నాలుగు నెలల నుండి ఆదాయములో వెనుకంజ వేసిందని లాభాలలో పెరుగుదల యుంటే 3వ పి.ఆర్.సి. రావటం సులభమని సంకేతము ఇచ్చినారు. గమనించాలి. తేది. 31-12-2016 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్. నష్టాలు 4890 కోట్లు, 2013-14 నాటి నష్టము 7,019 కోట్లు, 2014-15 సం॥ము నష్టము 8234 కోట్లు, 2015-16 నాటికి 3880 కోట్లు మొత్తం

మీద బి.ఎస్.ఎన్.ఎల్. రెవెన్యూ 2013-14లో 27,996 కోట్లు, 2014-15నకు 28,645 కోట్లు, 2015-16 నాటికి అది 32,919 కోట్లుగా యున్నది.

3. ఈ మధ్య కాలంలో లీస్టేట్ కంపెనీ అయిన ఎం.టి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.ఎల్.తో మర్జ్ చేయాలని ప్రతిపాదనలు జోరుగా జరుగుచున్నవి. యం.టి.ఎన్.ఎల్. ఉద్యోగులు బి.ఎస్.ఎన్.ఎల్.లోని పే-స్కేల్స్‌ను ఒప్పుకొని, పెన్షన్ పొందటానికి సుముఖంగా ఉంటున్నారని తెలిసింది. అదే జరిగితే సుమారుగా 30,000 మంది ఉద్యోగులు బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరితే పరిస్థితి ఎలా ఉంటుంది? ఇది అంతయు నీతి అయోగ్ కనుసన్నలలో జరుగుతుందని తెలుస్తుంది.

4. 23-02-2017న జరిగిన సమావేశములో సిబ్బందికి ఇచ్చే యూనిఫాం నగదు రూపంలో ఇవ్వాలని ప్రతిపాదించినది. కానీ నిర్ణయము మార్చి రెండవ వారానికి వాయిదా పడింది.

5. బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న యూనియన్లు మరియు అసోసియేషన్లు తేది. 09-03-2017న గవర్నర్ మరియు జిల్లా కలెక్టర్లకు మెమోరాండంలు ఇవ్వాలని నిర్ణయించినారు. దానిలో ముఖ్యంగా నీతి ఆయోగ్ సిఫారసులను వ్యతిరేకించాలని, ఫార్మేషన్ ఆఫ్ సబ్సిడరీ టవర్ కంపనీ ప్రతి పాదనలను వ్యతిరేకించాలని, జియో నెట్ వర్క్‌నకు ఇస్తున్న రాయితీలు నిలుపుదల చేయాలని మరియు బి.ఎస్.ఎన్.ఎల్.కు ఫ్రీ 4జిని వాడుకొనటానికి వెసులు బాటు కల్పించాలని తెలియజేసారు. తెలుగు రాష్ట్రాలలో ఎం.ఎల్.సి. ఎన్నికలు తేది. 09-03-2017 న జరుగుచున్నవి. కావున తేది. 09-03-2017కు బదులుగా తేది. 10-03-2017 న గవర్నర్ / కలెక్టర్లకు మెమోరాండంలు ఇవ్వాలని నిర్ణయించడమైనది.

కావున తేది. 10-03-2017 మరియు తేది. 16-03-2017న పై తెలియచేసిన కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరుచున్నాను.

ధన్యవాదములతో..

భవదీయుడు

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. – జిందాబాద్**

**కార్మికుల ఐక్యకత – వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. – లాంగ్ లీవ్**